క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 'చలో హైదరబాద్' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే ఉద్యోగ కార్మికులను శాశ్వతం చేయాలని, మోదీ తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 29న చలో హైదరబాద్ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈసందర్భంగా ఇందిర పార్కు వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రవి, లక్ష్మన్న, ఈదుల గంగారాం, భూదేవి పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

నందిపేట్: ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రామచందర్‌పై అనుచిత ఆరోపణలు చేసిన కట్ట నరేష్‌పై చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు నందిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండల ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు విధులు బహిష్కరించి, పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మున్సిపల్ కార్మికులను విధుల్లో చేరాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్, సానిటరి ఎస్సై మహేష్ నచ్చజెప్పిన వినలేదు. తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికులు బాబురావు, రాహుల్, శ్రీకాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



బాల్కొండ: సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ ఈఈ చక్రపాణి పేర్కొన్నారు. వీఆర్‌ఏల నుంచి లష్కర్‌లుగా నియమితులైన వారికి గురువారం ఆయన ప్రాజెక్ట్ వద్ద విధులపై అవగాహన కల్పించారు. కాలువల ద్వారా కొనసాగే నీటిని తూంల ద్వారా చివరి ఆయకట్టు వరకు అందించుటలో లష్కర్‌ల పాత్ర కీలంగా ఉంటుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఆయకట్టు పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. డిప్యూటీ ఈఈలు గణేష్, రఘుపతి, ఏఈఈలు సారిక, శ్రీనయన, రాము తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రారంభం

బాల్కొండ: మండల కేంద్రానికి డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలను గురువారం తాత్కలికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణు/ గోపాల స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశానుసారం జూనియర్ కళాశాలలోనే డిగ్రీ కళాశాల కార్యకలాపాలను నిర్వహిస్తామన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీలో మొదటి సంవత్సరంలో సీటు పొందవచ్చన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

మోర్తాడ్: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండలకేంద్రంలో పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. ఏర్గట్ల మండలంలో పని చేస్తున్న ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని ఇతరత్రా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పోస్టుకార్డుల ద్వారా వెల్లడిస్తూ పోస్టు చేశారు. సంఘ ప్రతినిధులు లలితా భార్గవి, సునీత, త్రివేణి పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన



కమ్మర్‌పల్లి: మండలానికి మంజూరైన జూనియర్ కళాశాల తరగతుల నిర్వహణ కోసం కమ్మర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఐఈవో రఘురాజ్ గురువారం పరిశీలించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులను ప్రవేశ పెడుతున్నామని డీఐఈఓ తెలిపారు. అడ్మిషన్లు శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. అడ్మిషన్ తీసుకునేవారు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు. ఎంపీడీవో సంతోష్‌రెడ్డి, జీపీ కార్యదర్శి శాంతి కుమార్, హెచ్ఎం రాజేశ్వర్ పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

నందిపేట్: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీని బలోపేతం చేయాలని ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ సూచించారు. మండలంలోని ఉమ్మెడ, మాయాపూర్ గ్రామాలలో గురువారం పోలింగ్ బూత్ కమిటీలను ఆయన ఏర్పాటు చేశారు. నాయకులు లింగం, మోహన్, సర్పంచ్ పోశెట్టి ఎంపీటీసీ మనోజ్‌రావు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరుకుపోయిన నీటిపన్ను బకాయిలు

- బోధన్ బల్దియాకు రావాల్సినవి రూ.56 లక్షలు
- పట్టించుకోని అధికారులు



బోధన్ మున్సిపాలిటీ కార్యాలయం

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ బల్దియాకు నీటి పన్ను బకాయిలు రోజురోజుకు భారంగా మారుతున్నాయి. ఇప్పటి వరకు పేరుకుపోయిన బకాయిలు రూ. 56 లక్షల వరకు ఉన్నాయి. అయినా అధికారులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వీడటం లేదు. దీంతో బకాయిలు పేరుకుపోయి నిర్వహణ ఇబ్బందిగా మారే అవకాశము ఉంది.

నిత్యం 23లక్షల గ్యాలన్ల నీరు..

బోధన్ బల్దియా పరిధిలో 38వార్డులు ఉన్నాయి. 18,150 నివాసాలు ఉండగా వీటిలో ఇళ్లతో పాటు ప్రభుత్వ, వ్యాపార సముదాయాలతో కలిపి నీటి కుళాయి కనెక్షన్లు 10,500 ఉన్నాయి. బల్దియా అధికారులు ఒక్కో నీటి కుళాయికి నెలకు రూ. 100 పన్ను వసూలు చేస్తారు. ప్రతిరోజు పట్టణానికి 10ఎంఎల్‌డీ (23లక్షల గ్యాలన్ల) నీటిని సరఫరా చేస్తారు. బల్దియాకు ప్రధాన నీటి వనరు బెల్లాల్ చెరువు నుంచి నీటిని పైప్‌లైన్‌ల ద్వారా పట్టణంలోని రాకాసీపేట్ కాలనీలోని వాటర్ వర్క్స్‌కు తీసుకు వచ్చి నీటిని శుద్ధి చేసి సరఫరాను చేపడుతారు. సరఫరా కోసం నెలకు రూ. 28 లక్షల వరకు వెచ్చిస్తారు. మంచి నీటి సరఫరా లేనిచోట నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరచేస్తున్నారు.

బల్దియా పరిధిలో నీటి కుళాయి కనెక్షన్లు ఉన్న ఇంటికి వెళ్లి అధికారులు పన్ను వసూలు చేయాల్సి ఉంది. ఇది మరిచిన అధికారులు బకాయిలు పేరుకుపోయినా అలసత్వం మాత్రం వీడడం లేదు. బకాయిలు పేరుకు పోయి నిర్వహణ ఇబ్బందిగా మారే అవకాశము ఉంది. నీటి సరఫరాలో వచ్చే పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మతులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి వాటి కోసం నెలకు రూ. లక్షల వరకు వెచ్చిస్తారు. గతంలో ఆస్తి పన్నుతో పాటు నీటి పన్నును సైతం బల్దియా అధికారులు వసూలు చేసే వారు. ప్రస్తుతం నీటి పన్ను బకాయిల వసూలు ఊసే లేకుండా పోయింది. ఇప్పటికైనా బల్దియా అధికారులు స్పందించి పేరుకుపోయిన నీటి కుళాయి బిల్లులను సత్వరమే వసూళు చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

వసూలు చేసేందుకు కృషి చేస్తాం

పట్టణంలో పేరుకుపోయిన నీటి పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు ఇప్పటికే చేపట్టాం. రెండు టీంల ద్వారా బిల్లుల వసూలు చేపడుతున్నాము. ప్రతీ రోజు రూ. 12వేలు వసూలు చేసేలా టార్గెట్ విధించాము. నీటి పన్ను బకాయిలను త్వరిత గతిన చెల్లించి ప్రజలు బల్దియా అభివృద్ధికి సహకరించాలి.

– లింగంపల్లి శివానందం, డీఈ, బోధన్

కుటుంబ పాలనతోనే అవినీతి



పండరీపూర్ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

రెంజల్(బోధన్): కుటుంబ పాలన ద్వారనే అవినీతి జరుగుతుందని పండరీపూర్ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే అన్నారు. మండలంలోని నీలా శివారులో గల రైతువేదికలో గురువారం పార్టీ మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ కుటుంబ పార్టీ కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుక వచ్చేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

నిరసన గళం..

పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో కొందరు నిరసన గళం వినిపించారు. ఎంపీపీ, జెడ్పీటీసీలు లోలపు రజని, మేక విజయ స్టేజీ పైకి వెళ్లకుండా కార్యకర్తల సీట్లలో కూర్చుని నిరసన తెలిపారు. అనుభవం లేని వ్యక్తులకు పార్టీ బాధ్యతలను అప్పగించడం వల్ల వచ్చే ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్ట జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఒక్కొక్కరితో చర్చించి అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానని భరోసా ఇచ్చారు. నాయకులు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గోపీక్రిష్ణ, పోచయ్య, చుక్కరాజుగౌడ్, గోపాల్, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'భగీరథ' పేరుతో ప్రజాధనం లూటీ



మాట్లాడుతున్న ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి

వేల్పూర్: మిషన్ భగీరథ పేరుతో మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రజాధనం లూటీ చేశారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని వెంకటాపూర్ ఇందిరమ్మ కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపసర్పంచ్ కాలనీవాసుల సమస్యలపై సర్పంచ్‌ను నిలదీయగా, మంత్రి అండతో ఉపసర్పంచ్ చెక్‌పవర్ రద్దు చేయించారని మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. తక్షణమే కాలనీలో బీజేపీ తరపున పైప్‌లైన్ వేయించి నీటి సమస్య తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్కన్నగారి మోహన్, ఉపసర్పంచ్ ప్రశాంత్, నాయకులు ఏలేటి రమేశ్‌రెడ్డి, నర్సారెడ్డి, మధు, రమేశ్ పాల్గొన్నారు.

'బాల్కొండలో రాక్షస పాలనను అంతమొందించాలి'



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

మోర్తాడ్: బాల్కొండ నియోజకవర్గంలో రాక్షస పాలనను అంతమొందించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి పేర్కొన్నారు. మోర్తాడ్‌లోని ప్రజా నిలయంలో గురువారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి అందరు కష్టపడాలని సూచించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

భీమ్‌గల్: మండలంలోని సంతోష్‌నగర్ తండాకు చెందిన పలువురు యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాగేంద్ర, మహేష్, పాల్య శివ పాల్గొన్నారు.

అభివృద్ధికే మళ్లీ పట్టం కట్టాలి

బాల్కొండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధికే మళ్లీ పట్టం కట్టేలా ప్రజలు ఓట్లు వేయాలని బీఆర్ఎస్ ముప్కాల్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ అన్నారు. ముప్కాల్ మండలకేంద్రంలో గురువారం ఆయన ఆటోలకు ప్లెక్సీలు అతికిస్తు ప్రచారం చేశారు. నాయకులు ఉమాశంకర్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

ఓటర్ నమోదులో జాగ్రత్తలు పాటించాలి

ఎడపల్లి(బోధన్): బీఎల్‌వోలు ఓటర్ నమోదు, ఓటును తొలగించే అంశాలలో జాగ్రత్తగా పని చేయాలని బోధన్ ఆర్డీవో రాజా గౌడ్ సూచించారు. మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన బీఎల్‌వోల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. తహసీసిల్దార్ మోతిలాల్ నాయక్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎంపీ ఓ చంద్ర బోస్ మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో గురువారం దివ్యాంగులు ప్రభుత్వం పింఛన్‌ను పెంచడంతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్‌లు లింబారెడ్డి, పూజిత, కిశోర్‌రెడ్డి, సాయిలత, మధు వర్మ పాల్గొన్నారు.

డాక్టర్ మధుశేఖర్‌కు సన్మానం

పెర్కిట్(ఆర్మూర్): రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ మధుశేఖర్‌ను గురువారం టీఎన్‌జీవోస్ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు తార సన్మానించారు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గురువారం మున్సిపల్ అధికారులు పరిశీలించారు. దరఖాస్తుదారుల ఇంటివద్దకు వెళ్లి వారు వివరాలను పరిశీలించారు. సిబ్బంది యుగేంధర్, అశోక్ ఉన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

రుద్రూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పించారు. వైద్యాధికారి ఆయేషా సిద్దిఖా మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లక్షణాలు వివరిస్తూ తీసుకోవాల్సిన చికిత్స విధానం తెలియజేశారు. సూపర్‌వైజర్‌లు అర్షద్, పద్మ, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆయుష్ వైద్యాధికారి ప్రేమలత, సిబ్బందితో కల్సి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న వారికి ఆయుర్వేదిక్ మందులు అందజేశారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, ఫార్మసీస్ట్ పురుషోత్తం, గౌరీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

నవీపేట(బోధన్): బ్రహ్మకుమారిస్ నిజామాబాద్ సంస్థ నిర్వాహకులు బికె సునీత బెహన్జి, వారి బృందం గురువారం నవీపేటలోని డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ ఇతర అధికారులకు రాఖీలు కట్టారు. బ్రహ్మకుమారీస్ బృందం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్‌లు



మాక్లూర్: మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. సర్పంచులు చింత మల్లారెడ్డి, పావణి శ్యామ్‌రావు, సవిత భోజన్న, సింగారి లింగం, తదితరులు ఉన్నారు.

నవీపేట(బోధన్): మూడోసారి బోధన్ ఎమ్మెల్యే టికెట్ షకీల్‌కు వచ్చినందుకు నవీపేట మండల అధ్యక్షుడు నర్సింగ్ హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. సొసైటీ చైర్మన్ అబ్బన్న, తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు..

బాల్కొండ: ముప్కాల్‌మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు గురువారం చేపట్టారు. సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

భీమ్‌గల్: మండలంలోని బాచన్‌పల్లి, పల్లికొండ, పురాణిపేట్, బాబానగర్ కాలనీ, జాగీర్యాల్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను గురువారం జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య ప్రారంభించారు. జెడ్పీకో అపన్ మోయిజ్ ఉన్నారు. అలాగే పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

ఎల్‌వోసీ అందజేత



వేల్పూర్: మండలంలోని సాహేబ్‌పేట్ గ్రామానికి చెందిన అశోక్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో గురువారం బాధితుడి చికిత్స కోసం రూ.1లక్ష ఎల్‌వోసీని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హైదరాబాద్‌లో అందజేశారు. సర్పంచ్ కైరి సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్, హాసాకొత్తూర్ గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు గురువారం అందజేశారు. నాయకులు బైకని మహేష్, సక్కారం అశోక్, బోడ దేవేందర్, తెడ్డు కిరీటీ, నోముల నరేందర్, మేడం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ మున్నూరు కాపు కులసంఘ భవనం నిర్మాణానికి ఎంపీ అర్వింద్ 'ఎంపీలాడ్స్' నిధుల నుంచి రూ. 4.50 లక్షల రూపాయలు మంజూరు చేశారు. గురువారం అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను చౌట్‌పల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి సంఘ సభ్యులకు అందజేశారు.

పీజీ సెట్‌లో ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు పీజీ ఎంట్రెన్స్ పరీక్షలో ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ధనవేణి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు విభాగంలో భావన 14వ ర్యాంకు, అనిత, 42, మహేశ్వరి 54, మైక్రోబయాజీలో ఎస్. శివాణీ, 29, బయోటెక్నాలజీలో ఎస్.శివాణీ 84వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినంధించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ –నిజామాబాద్ ఆర్టీసీ బస్సు శక్కర్‌నగర్ వయా నర్సాపూర్ రోడ్డు మీదుగా నడపాలని 4వ వార్డు కౌన్సిలర్ దేగావత్ ధూప్‌సింగ్ కోరారు. ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌ను గురువారం ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు.

చంద్రయాన్–3 విజయోత్సవాలు

మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్/బాల్కొండ/నవీపేట/మాక్లూర్: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రయోగించిన 'చంద్రయాన్–3' విజయవంతం కావడంతో ప్రజలు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో విద్యా సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. అలాగే పలు పాఠశాలల్లో ఇస్రో, చంద్రయాన్ అక్షరాల ఆకారంలో కూర్చొని, ఇస్రోకు అభినందనలు తెలిపారు.



ఆర్మూర్‌లో విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ



నవీపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో..



ధర్మోరా పాఠశాలలో..



ముప్కాల్ మండల కేంద్రంలో..



కల్లెడి ప్రభుత్వ పాఠశాలలో..

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచాలి



బోధన్: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉన్నతి కార్యక్రమం కోఆర్డినేటర్ నరేష్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, కస్తూర్బా పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, రెసిడెన్షియల్ స్కూల్ హెచ్‌ఎంలకు ఉన్నతి కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో విద్యార్థుల అభ్యసన నష్టాలను సరిదిద్ది, వారి సామర్థ్యాలు పెంచాలన్నారు. ఎంఈవో నాగనాథ్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో గురువారం ఇంట్రాముర‌ల్ గేమ్స్‌ను ఎస్‌హెచ్‌వో సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యా సంస్థల అధినేత డాక్టర్ అమృత లత, ప్రిన్సిపల్ కవిత దివాకర్, పీఈటీ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్‌పాసుల అందజేత



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను గురువారం ఉచిత బస్సు పాసులను అందజేశారు. డిపో మేనేజరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్ కుమార్

పెర్కిట్(ఆర్మూర్): ఓటరు జాబితాలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో వినోద్ కుమార్ సూచించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని లాలన వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులకు గురువారం ఓటరు నమోదు ప్రక్రియ, ఓటింగ్ సరళిపై ఆర్డీవో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగుల అభ్యర్థన మేరకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే 2023 అక్టోబరు ఒకటో తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఆగస్టు 26, 27, సెప్టెంబరు 2, 3 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో తమ సమీపంలోని పోలింగ్ కేంద్రంలో గాని బీఎల్‌వోకు గాని, తహసీల్దార్ కార్యాలయంలో గాని తమ పేరును నమోదు చేసుకోవాలాని సూచించారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ మాజీద్, నాయబ్ తహసీల్దార్ విజయకాంత్ రావు, సర్పంచ్ మచ్చర్ల పూజిత కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



బోధన్: బోధన్ ఐదవ జిల్లా అడిషనల్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ పదవీకాలం బుధవారం ముగిసింది. ఆయన స్థానంలో స్థానిక అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పల్నాటి సమ్మయ్య ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసి క్యూషన్ వై.జయంతి ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మి నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఆర్మూర్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీ

ఆర్మూర్: బీఆర్ఎస్ ఆర్మూర్ అసెంబ్లీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించడంతో శుక్రవారం ఆయనకు శుక్రవారం ఘన స్వాగతం పలుకుతూ ప్రజా ఆశీర్వాద ర్యాలీ నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ నాయకుడు పండిత్ ప్రేమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు.

కోటగిరికి స్పీకర్ రాక

రుద్రూర్:కోటగిరిలో చేపట్టిన అభివృద్ధి పనులకు శుక్రవారం స్పీకర్ పోచారంశ్రీనివాస్‌రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – కోక్(తెలుగు)
-11.00 2.35 6.10 9.45

స్క్రీన్-2 – గాండివధారి అర్జున (తెలుగు)
- 10.00 1.00 4.00 7.00 10.00

స్క్రీన్-3 – -జైలర్(తెలుగు)
-11.35 3.00 6.25 9.50

స్క్రీన్-4 – బెదురులంక-2012(తెలుగు)
- 12.30 3.40 6.50 10.00

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నందిపేట్: గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ కోరారు. మండలంలోని లక్కంపల్లి , సీహెచ్ కొండూరు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. సిహెచ్ కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులుగా మేతరి గంగ సాయిలు, ఉమ్మెడ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జెల్ల లక్ష్మణ్ ఎన్నికయ్యారు. నాయకులు పెంట ఇంద్రుడు, గంగాధర్, ప్రశాంత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

సిట్టింగ్ ఎమ్మెల్యేలను గెలిపించుకుంటాం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ డివిజన్‌లో రెండు నియెజకవర్గాల్లోని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని, బాల్కొండ ఎమ్మెల్యే మంత్రి ప్రశాంత్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకుంటామని ఆర్మూర్ బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో గురువారం బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను తిరిగి టికెట్ ఇవ్వడం వారు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు నరేందర్, మోహన్, శ్రీధర్, కృష్ణంరాజు, దేవన్న, గణేష్ ఉన్నారు.